# వీడిన భ్రమలు

**అన్ని విధాల ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునేవారు కొంతమంది అవుతే, కొంత మంది జీవితంలో ఎవరు  చెప్పిన వినక మూర్ఖంగా ప్రవర్తిస్తూ అనుభవం మీదగాని తమ తప్పిదాన్ని తెలుసుకోరు.**



శ్రీవారు, నేను అపుడే రిక్షా దిగుతున్నాము. మమ్మల్ని చూస్తూనే వచ్చింది పక్కింటి పిన్నిగారు అన్నపూర్ణమ్మ.

"ఏమమ్మా అరుణా! ఇపుడే వస్తున్నట్లున్నారు. ఎక్కడనుంచి? ఏమిటి?" అన్నది.

"పక్క వూరిలో బాబా వున్నారంటే అక్కడికి వెళ్ళి వస్తున్నాము పిన్నిగారు" అన్నాను. "ఆయన సంతానం లేనివారకి కలిగేటట్లు చేస్తాడు" సౌమ్యంగా చెప్పానేగాని ఆవిడ మీద పీకలవరకు కోపం వచ్చింది. "మేం ఎక్కడికి వెళ్ళేది? ఏం చేసేది? చివరికి బెడ్‌రూమ్ సంగతులు కూడ, ఏం చేసింది? ఎంతసేపు గడపింది, అన్ని వూసగుచ్చినట్లు యీవిడకి చెప్పాలి. ఆరాలు తీయడం తప్ప యింకేమీ పనిలేదు" అనుకుంటూ తాళం తీసి లోపలకు వచ్చాను.

ఊరికి వేళ్ళే హడావిడిలో ఎక్కడ సామాను అక్కడే వదిలి వెళ్ళడంతో ఇల్లంతా శుభ్రం చేస్తున్నాను.

ఇంతలో అన్నపూర్ణమ్మగారు మరల వచ్చింది. వాళ్ళ మనవడిని ఉయ్యాలలో వేస్తున్నారుట బొట్టుపెట్టి చెప్పడానికి.

పని చేస్తున్నానన్న మాటేగాని మనస్సులో ఏదో బాధ. ప్రతి స్త్రీకి మాతృత్వం ఎంతటి వరం. ఆ తృప్తి, ఆ గర్వం, ఆ గౌరవమే వేరు. "అమ్మ" అనిపించుకొనడంలో ఎంత మాధుర్యం వుంది! కానీ నాకు అది తీరని కోరికగానే మిగిలిపోయింది.

నాతోటి వారంతా పిల్లపాపలతో ఎంత చక్కగా సంసారాలు చేసికుంటున్నారు. నాతరువాతి నాతోటి కోడలు రామలక్ష్మణులలాంటి పండంటి ఇద్దరు కవలల్ని కన్నది. కొంత మందికి వద్దన్నా సంతానం కలుగుతారు. నాకెందుకీ దురదృష్టం? అన్నీ అమర్చిన భగవంతుడు ఈ లోపం ఎంతుకు పెట్టాడు" అని ఆలోచిస్తున్న నాకు పేరంటం గుర్తు రావడంతో తయారయి వెళ్ళాను.

# అన్నా విజయలక్ష్మి

అన్నపూర్ణమ్మగారి కోడలు తన నోముల పంటని కళ్ళారా తృప్తిగా చూసుకుంటూ మురిసిపోతోంది.

ఆ బాబుని చూచి నాకు ఊరుకో బుద్ధి కాలేదు. ఎత్తుకుందామని చేతులోకి తీసికున్నాను. ఏదో తెలియని వులకింత. ఏదో మధురభావన. ఆ బాబు తన్నుతుంటే తీయని అనుభూతి.

అంతలోనే ఎవరో "ఆవిడకెందుకు ఇచ్చారమ్మా పిల్లవాడిని?" అని అనడం నాకు వినిపించి నా అనుభూతుల నించి తేరుకున్నాను."ఆడదానికి ఆడదే శత్రువు. పిల్లలు లేని స్త్రీ అంటే గొడ్రాలని భావన. ఆవిడ ఏ పని చేసినా అపశకునంలా భావిస్తారు. సానుభూతి తెలిపేకంటే తోటి స్త్రీని హింసించేందుకే ప్రయత్నిస్తారు" అనుకొని నాకు కష్టం కలిగిన నా మనస్సుకి సమాధాన పరచుకొని ఏమీ వినసిధానిలా పిల్లవాడిని తల్లికి యిచ్చేశాను. ఒక్క నిమిషం కూడా అక్కడా వుండబుద్ధికాలేదు. హృదయంలో అగ్ని పర్వతాలు పగిలి లావా ప్రవహిస్తున్న బాధ. మధ్యలో తిరిగి వస్తే మర్యాద లక్షణం కాదని ఫంక్షన్ అయ్యేవరకు వుండి ఇంటికి వచ్చాను.

x x x x x x

ఉదయం లేచినది మొదలు పిల్లల గురించిన నా ఆలోచనలు అధికమవుతున్నాయి. ఇలా ఆలోచిస్తూ వుండగా గేటు చప్పకు అయింది. సుమారు పదహారు సంవత్సరాలు వుంటాయేమో ఒక అమ్మాయి గేటు తీసికూని లోపలికి వచ్చింది.

"అమ్మా! నేను ఒక మనిషి కోసం వచ్చాను. అతను ఇటుగా వచ్చాడని తెలిసింది. మా అమ్మకు సుస్తీగా ఉన్నది. అతను అన్ని రకాల వ్యాధులు నయం చేస్తాడుట. సంతానం లేని వారికి సంతానం కూడ కలుగుతుందిట. అతను నల్ల కంబలి కప్పకుని పిల్లన గ్రోవి ఊదుకుంటూ వస్తాడు. మేము రామాలయం వద్ద వుంటాము. మీకు గనుక కన్పిస్తే అతనిని రామాలయం వద్దకి రమ్మని చెప్పండి. మీకు వున్నెం ఉంటుంది తల్లీ" అవి చెప్పి వెళ్ళిపోయింది.

ఆమె మాటలు నాకు చీకటిలో చిరు దీపంలా, గాఢాంధకారంలో మిణుగురులా అనిపించినవి. ఏదో ఆశ అతన్ని కనిపిస్తే బాగుంటు అని ప్రతి క్షణం ఎదురుచూస్తున్నాను.

మూడవ రోజు అతను దేవుని దూతలా రానే వచ్చాడు. నా సంతోషానికి అవధులు లేవు.

"అమ్మా! కాస్త అన్నం పెట్టండి. మీకు వున్నెం వస్తాది" అన్నాడు. అన్నం తీసికు వచ్చాను. జోలె పడుతూ, "అమ్మా! నీకు యింకా కడుపు పండ లేదు. మవ్వు చేయని పూజలేదు. మొక్కని దేవుడు లేడు. దర్శించని స్థలం లేదు" అన్నీ అలా చెబుతుంటే ఎందుకో నాకు నమ్మకం కుదిరింది.

వరండాలోకి రమ్మని, కూర్చోమన్నాను.

శేరుబియ్యం, పసువు, కుంకుమ, దారం బంతి తెమ్మన్నాడు. ఇచ్చాను. చిన్న ఖాళీ డబ్బా తెమ్మన్నాడు. అంతులో మూడు నవర్సుల బంగారం, రూపాయ నాణెములు పది, చిన్న తెల్ల కాగితము వెయ్యమన్నాడు.

ఆశ ఆలోచింపనివ్వదుగదా! మూడు నవర్సుల బంగారం గొలుసు, పది రూపాయి బిళ్ళలు, చిన్న కాగితం, అక్షింతలు డబ్బాలో వేయించి మా చేతే మూత పెట్టించి చుట్టూరా దారం చుట్టాడు.

లోపలికి వెళ్ళి ఒకళ్ళని నీరు, ఒకళ్ళని కర్పూరం తెమ్మన్నాడు. పచ్చనీరు, ఎర్ర నీరు తయారుచేసి డబ్బాచుట్టూ తిప్పి కర్పూరం హారతి యిచ్చాడు. ఆ డబ్బా బీరువాలో పెట్టి మూడవరోజు తీసి చూడమన్నాడు. "అందులో పిల్లలు ఎవుడు కలగేది, ఆడ పిల్లన, మగ పిల్లవాడ అనేది కాగితంమీద వ్రాసి వుంటుందని" చెప్పి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన తరువాత గుర్తు వచ్చింది. రంగునీళ్ళు ఎక్కడ పోయాలని, అజ్ఞానికి అనేక సందేహాలు.

అతను ఎక్కడున్న కనిపిస్తాడేమొ అడిగిరమ్మని శ్రీవారిని తొందరచేశాను. పక్క వీధిలో కనిపించాడుట. బట్టలు చిరిగి తల చెదిరి స్పృహలేని స్థితిలో పడివున్నాడుట. రొప్పకుంటూ తిరిగి వచ్చారు.

కలగబోయే పిల్లల గురించి రకరకాల ఆలోచనలతో ఆతృతగా వున్నమేము మూడవలోజు బీరువాలోని డబ్బా తీసి చూశాము. అందులో రాళ్ళు, అక్షింతలు తప్ప ఏమీ లేవు.

మాకు కాళ్ళూ చేతులు ఆడలేదు. నిశ్చేష్టులమయ్యాము. శ్రీవారు నీరసంతో కూలబడ్డారు నాకళ్ళు నీటి చలమలయ్యాయి. ఉండబట్టలేక నేను లబోదిబోమంటూ పెద్దగా పెడబొబ్బలు పెడుతూ ఏడుస్తుంటే పక్కింటి పిన్నిగారు విని లోపలికి వచ్చారు.

"అమ్మా అరుణా! నీకు తల్లిలాంటి దాన్ని చెబుతున్నాను విను. నేను అంతా గమనిస్తూనే వున్నాను. నీకు పిల్లలు లేరని ఎంత బాధపడుతున్నావో నాకు తెలుసు. గాలిలో దీపం పెట్టి దేవుడా నీవే దిక్కు అనడము సబబు కాదు. మంచి వైద్యుని సలహా తీసికుంటే మంచిది. సైన్సు ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో చదువుకున్న మీరు కూడ అజ్ఞానంగా మూఢ నమ్మకాల నీడల్లో జీవితాన్ని పాడు చేసికుంటున్నారు. బాబాలని, తాయెత్తులని మూఢనమ్మకాలతో సమయం వృధా చేసికొనద్దు. ఇప్పటికైన మించిపోయింది లేదు. తగిన వైద్యుని సలహా పాటించండి. సంతాన సాఫల్యతా కేంద్రాలు ఎన్నోఉన్నాయి. ఇదిగో మీ బాబాయిగారు ఈ న్యూస్ పేపరు యిచ్చారు. ఫోటోతో సహా పేపరులో వేశారు చూడు తల్లీ" అని పేపరు ఇచ్చారు.

"ఇంకో మాట తల్లి. మొన్న మీ ఇంటికి వచ్చిన అబ్బాయి ప్రవర్తన అంతా నేను గోడమీంచి చూస్తూనే వున్నాను. నీళ్ళు, కర్పూరం తెమ్మని మిమ్మల్ని లోపలికి పంపి బంగారం వేసిన డబ్బా తన సంచిలో పెట్టుకొని అతని సంచిలోని దారం చుట్టిన డబ్బా మీ ముందు వుంచాడు. ఇదిగో నీ గొలుసు. మీ బాబాయిగారు నాలుగు తన్ని ఆరోజు వాడి దగ్గరనుంచి లాక్కున్నారు. మూడు రోజుల క్రితం వచ్చిన ఆ అమ్మాయి కూడ వాళ్ళ మనిషేనట"

ఇప్పటికైనా మూఢనమ్మకాలు వదిలి వెంటనే తగిన వైద్యుని సలహా పాటించండి. మా కోడలు పండంటి బిడ్డను కనలేదా! రా తల్లీ డాక్టరు వద్దకి నేను తీసికు వెళతాను" అన్నారావిడ.

అజ్ఞానినై పిన్నిగారి సహృదయాతను అర్థం చేసికోలేని నేను మనస్సులో కృతజ్ఞతా భావం ఉప్పొంగగా ఆవిడ భుజంపై వాలిపోయాను.

●



సునీల్ శెట్టి

చినుకు చినుకు పడ్తుంటే రొమాంటిక్‌గా అనిపిస్తుంది. వానాకాలంలో నాకు ముంబయ్‌లోనే వుండడం ఇష్టం.

అయితే మంగుళూరు వెళ్ళినప్పుడు వర్షంలో సువిశాల క్షేత్రాలను చూస్తూ పారవశ్యంలో మునిగిపోతాను. నా పిల్లలకూ ఆ నిజమైన స్వర్గాన్ని మాపించాలని నా అభిలాష.